DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vartha.com | సంపుటి: 1 | సంచిక: 32 | ఆదివారం, సెప్టెంబర్ 07, 2025 | పేజీలు: 06 | వెల: 3/-

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

- కోటి రూపాయల కలశం తస్కరణ


4లో..

## ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

- ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ


2లో..



# పులకించిన భక్తజనం

- శోభాయమానంగా గనేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి

**హైదరాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):**

వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు

మిగతా 2లో..

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు



### కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు

**గజ్వెల్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):**

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది.

మిగతా 2లో..

# యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

- ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

**నిజామాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):**

యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

## నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

- ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం
- భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు


2లో..

## గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

- ఏ పండగ అయినా తొక్కిసలాట రాకుండా చూస్తాం
- ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్


2లో..

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం


- యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత


2లో..

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

- జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ
- ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):**



జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

మిగతా 2లో..

# గ్యాంగ్ వార్

## భూపాలపల్లి లో దారుణం

- అంతరాష్ట్ర ముఠాగ,ఏర్పాడి గంజాయి రవాణా,చైన్ స్నాచింగ్,దొంగ తనాలే వీళ్ళ వృత్తి
- కలిసి పని చేసి ఆపై కడతేర్చి
- అప్రూవర్ గ మారి మృతుడు తమ గూర్చి పోలీస్ లకు చెప్తాడనే హత్య
- అతికిరాతకంగా హత్య చేసిన స్నేహితులు



**భూపాలపల్లి ,(డిడి9 వార్త):**

భూపాలపల్లి పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతర్రాష్ట్ర స్థాయిలో గంజాయి రవాణా, గొలుసు దొంగతనాలు, దోపిడీలను వృత్తిగా చేసుకున్న ముఠా యువకులు చివరికి తమ స్నేహితుడి ప్రాణాన్ని తీశారు. బాసిత్ అనే యువకుడు పోలీసుల వద్ద అప్రూవర్‌గా మారి తమ గూర్చి సమాచారం ఇస్తాడేమో అన్న భయం కారణంగా, బాబ్లు, ప్రశాంత్, కుశాల్ అనే ముగ్గురు మరో ముగ్గురి సహాయంతో అతి కిరాతకంగా కళ్ళు చేతులు కట్టేసి బండరాయి తో అప్పటికి వారి కోపం తగ్గలేదు, కాల్చి చంపినట్లు మృతుడి అక్క తెలిపింది ఈ నెల 3న బాసిత్‌ను కిడ్నాప్ చేసి మేడారం అడవిలోకి తీసుకెళ్లి, కాళ్ళు,చేతులు కట్టేసి, స్నేహితుల క్రూరంగా కొట్టి, చివరగా పెట్రోల్ పోసి సజీవదహనం చేశారు. ఈ దారుణం విని ఊరి ప్రజల గుండెల్లో భయం, కలతల రేఖలు పెరిగాయి. ముగ్గురు నిందితులందరూ బాసిత్‌కి అత్యంత సన్నిహిత స్నేహితులు. కలసి పెరిగిన, కలసి తగిన వారు చివరికి అతన్ని చంపడం, స్నేహ బంధం ఎంత భయంకరంగా విఫలమైందో చూపిస్తుంది. వీరి వయసు కూడా చాలా చిన్నదే. చదువుకోవాల్సిన, భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన వయసులోనే ముఠా మాయాజాలం, మత్తు, తక్షణ

మిగతా 2లో..

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు– సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు– పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

**హైదరాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో కూడా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ నివాస్ సేపట్, ఐపీఎస్, కల్మేశ్వర్ సింగేన్వార్, ఐపీఎస్ మరియు పుష్ప, డీసీపీ, పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు– మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడించలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు–ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు– భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

### యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** ఆదివారం రాత్రి సంపూర్ణ చందగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు– అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు. న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ): ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు. మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు– చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ అతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్‌తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు– పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ–మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు.

# పులకించిన భక్తజనం

మొదటి పేజీ తరువాయి...

శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, -టె-లిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷-లఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు– అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.







# ప్రశాంతంగా సాగిన నిమజ్జోనోత్సవాలు




### గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు

**హైదరాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన పక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు. అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు– చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది–కై–దన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు– తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్యాంగ్ వార్

మొదటి పేజీ తరువాయి...

డబ్బు కోరిక ఇలా జీవితాన్ని నాశనం చెసేయి భూపాలపల్లి పోలీసులకు తల్లి సభియా చేసిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు మొదలయ్యింది. పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వయసు, మాదకద్రవ్యాల అలవాటు, గతంలో జరిగిన గంజాయి గొడవల ఫలితంగా ఈ హత్యకు దారి తన్నింది. ఆంధ్ర తెలంగాణ లో వీరిపై కేసులు సైతం ఉన్నాయని తెలిపారు ఈ సంఘటన మరింత ఆందోళన కలిగించింది. చిన్న వయసులోనే ప్రాణాన్ని కోల్పోయిన బాసిత్ కథ, ముఠా, గ్యాంగ్ కల్చర్, మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల యువత భవిష్యత్తు ఎంతగా నాశనం అవుతుందో ప్రతిబింబిస్తుంది. ఈ ఘాటైన ఘటన తల్లిదండ్రులు, సమాజం, పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించకపోతే ఇలాంటి బాధలు కొనసాగుతాయని హెచ్చరిక ఇస్తోంది. ఈ ఘటన ఒక కుటుంబం మాత్రమే కాదు, మొత్తం ఊరుని కదిలించేసింది. భవిష్యత్తులో ఇంకో బాసిత్ బలి కాకుండా, సమాజం, యువత, తల్లిదండ్రులు అందరూ కృషి చేయాలి. స్నేహం, నమ్మకం, జీవిత విలువలను బలహీనపరచే ముఠా మాయాజాలాల నుండి యువతను రక్షించడమే ఇప్పుడు అత్యంత అవసరం.







## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

మొదటి పేజీ తరువాయి...

మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు– సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు– సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు– తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

మొదటి పేజీ తరువాయి...

మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

మొదటి పేజీ తరువాయి...

'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు– బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు– చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు. రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చిన అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య





**భద్రాచలం, సెప్టెంబర్ 6 (డిడి9 వార్త):** భద్రాచలం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య విస్తృత పర్యటన నిర్వహించారు. చర్ల మండలంలోని కొయ్యూరు అటవీ ప్రాంతంలో ITC Mission Sunehrakal ఆధ్వర్యంలో జరుగుతున్న బయోడైవర్సిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

ఈ సందర్భంగా చైర్మన్ వీరయ్య మొక్కలు నాటి, గ్రామ ప్రజలకు సందేశమిచ్చారు."భవిష్యత్ తరాల కోసం ప్రకృతి సంపదలను కాపాడుకోవడం అత్యవసరం. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పర్యావరణం, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

### ప్రజల సమస్యలపై చర్చ

స్థానిక ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విపులంగా చర్చించారు. ప్రజల విన్నపాలను ప్రభుత్వ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### ఘన స్వాగతం - కార్యకర్తల్లో ఉత్సాహం

చర్ల మండల వ్యాప్తంగా పొదెం వీరయ్యకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయన పర్యటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

### కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

ఈ పర్యటనలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయ్ భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఇర్ప శ్రీను, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవి, బసవయ్య, ఇందల బుచ్చిబాబు, కుమార్, పుల్లారావు, శ్రీను, వరప్రసాద్, కుమార్, సత్తిబాబు, చలపతి, మనోహర్, బుల్లిబాబు, వాసు, తిరుపతి రావు భాస్కర్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

### భక్తుల సౌకర్యం కోసం అధికారులు పర్యవేక్షణ

**భద్రాచలం సెప్టెంబర్ 6 (డిడి 9 వార్త):** ప్రతి ఏడాది గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా జరిగే నిమజ్జనోత్సవాలు గోదావరి తీరాన్ని సందడిగా మార్చేస్తాయి. భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రతి చిన్న విషయమూ భద్రతా పరంగా అత్యంత కీలకంగా మారుతుంది. ఈ నేపథ్యంలో భద్రాచలం గోదావరి నది తీరంలో నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించేందుకు పలువురు అధికారులు ఘాట్‌ను సందర్శించారు.ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ నిమజ్జన ఘాట్ వద్దకు చేరుకొని అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల సిబ్బందికి సూచనలు చేశారు. నదిలోకి బోటుతో వెళ్లి ప్రతిమల నిమజ్జనం జరుగుతున్న విధానాన్ని కూడా దగ్గరగా పరిశీలించారు.

### భద్రతపై ప్రత్యేక దృష్టి

ఈ సంవత్సరం గోదావరి ఉధృతి అధికంగా ఉండడం,శనివారం ఉదయం 11 గంటలకు 37.90 అడుగుల నీటిమట్టంతో గోదావరి ప్రవహించడం దృష్ట్యా నిమజ్జన కార్యక్రమంలో జనసంచారం, ట్రాఫిక్ సమస్యలు, రద్దీ వంటివి ముందే ఊహించబడతాయి. అందువల్లే అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టారు. ఘాట్ పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు,భక్తులు ఒక్కొక్కరుగా సురక్షితంగా వెళ్లేలా ప్రత్యేక మార్గాలను గుర్తించారు.ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనాలను వేరువేరు రూట్లలోకి మళ్లించేందుకు పోలీసులు ప్రణాళిక సిద్ధం చేశారు.అధికారులు మాత్రమే కాదు, స్థానిక ప్రజలు కూడా ఈ నిమజ్జనోత్సవంలో భాగస్వామ్యం కావాలని సూచనలు వెలువడ్డాయి. ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఈఓ శ్రీనివాసరావు సహా పలువురు అధికారులు కూడా పాల్గొని పరిస్థితిని అంచనా వేశారు.స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతకు స్వచ్ఛంద సేవా బాధ్యతలు అప్పగించారు.శానిటేషన్ సిబ్బందిని ఎక్కువగా మోహరించి, నది పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.భక్తులు విరివిగా వస్తారని భావించి ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే స్పందించేలా అంబులెన్స్ వాహనాలను సిద్ధం చేశారు. భద్రాచలం గోదావరి తీరంలోని ఘాట్ ఎప్పుడూ పవిత్రతకు ప్రతీక. నవరాత్రుల నిమజ్జన సమయంలో అది మరింత రంగులద్దుకుంటుంది. పెద్ద చిన్న విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చి నదిలో ముంచుతారు. డప్పులు, శంఖాలు, జై జై గణేశ్ నినాదాలతో నది తీర ప్రాంతం మార్మోగిపోతుంది. ఈ వాతావరణంలో భద్రతా చర్యలు లేకుంటే చిన్న తప్పిదం కూడా పెద్ద సమస్యగా మారే అవకాశం ఉండటంతో అధికారులు అతి జాగ్రత్తగా తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, "భక్తులు నిమజ్జన సమయంలో భయపడకుండా, ప్రశాంతంగా కార్యక్రమం పూర్తి చేసుకునేలా అవసరమైన పోలీసు సిబ్బందిని మోహరించాము. భద్రతే ప్రథమ ప్రాధాన్యం" అని తెలిపారు.








## శేర్లింగంపల్లి వినాయక ఉత్సవాల్లో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**శేర్లింగంపల్లి సెప్టెంబర్ 6 (డిడి 9 వార్త):** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయక నిమజ్జన, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని స్థానికులతో కలసి స్వామి వారిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొన్నారు.చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్‌కే స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. కూకట్పల్లి పాత శివాలయం వద్ద నిమజ్జన కార్యక్రమం నిర్వహించగా, సుమిత్రానగర్‌లో శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, భాస్కర అపార్ట్మెంట్స్ మరియు రామకృష్ణ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.




# వాజేడు గోదావరి ఘాట్‌లో వినాయక నిమజ్జనాల సందడి"

### గణనాధుడిని భక్తులు ఉత్సాహంగా సాగనంపిన అద్భుత క్షణాలు"



**వాజేడు, సెప్టెంబర్ 6 (డిడి 9 వార్త):** వాజేడు గోదావరి ఘాట్‌లో గణనాధ మహోత్సవ నిమజ్జనాలు భక్తి, ఉత్సాహం, ఆనందంతో ముగిశాయి. పట్టణం అంతా 11 రోజులపాటు గణనాధుడి భక్తి గీతాలతో మార్మోగింది. చివరి రోజు నదీ తీరానికి చేరుకున్న ఊరేగింపులు వాజేడు ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మికతను ప్రతిబింబించాయి. ప్రతిమలను ఇంటింటా, మండపాల్లో ప్రతిష్ఠించిన భక్తులు గణనాధుడికి ప్రతిరోజూ పూజలు, హారతులు, నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రాలు ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం అలరించింది. చిన్నా, పెద్దా అందరూ ఒకే ఉత్సాహంతో పాల్గొని గణనాధుడి ఆశీస్సులు కోరుకున్నారు. నిమజ్జన సమయానికి గోదావరి తీరమంతా కిటకిటలాడింది. ఊరేగింపుల మధ్య బాణసంచా కాంతులు, డప్పుల మోగింపు, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. ప్రతిమలు గోదావరి అలలపై తేలుతూ నదిలో మునిగిపోతున్న క్షణాలు చూసినవారందరికీ చిరస్మరణీయంగా నిలిచాయి. ప్రతిమ నిమజ్జనమయ్యాక గణనాధుడు తన ఆశీస్సులతో ఎల్లప్పుడూ కాపాడుతాడన్న నమ్మకం భక్తుల్లో కనిపించింది. కుటుంబాలు, స్నేహితులు, బంధువులు కలసి గణనాధ మహోత్సవాన్ని జరుపుకోవడం వాజేడు ప్రాంతంలో విశిష్ట సంప్రదాయం,వాజేడు గోదావరి ఘాట్‌లో జరిగిన గణనాధ నిమజ్జనాలు కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, భక్తి, సాంస్కృతిక వారసత్వం, ప్రజల ఐక్యతను ప్రతిబింబించే ఉత్సవంగా నిలిచాయి.వాజేడు గణనాధ మహోత్సవం భక్తుల మనసుల్లో చిరకాలం నిలిచిపోయే పండుగగా మారింది.





## నిమజ్జనోత్సవంలో హైడ్రా

**హైదరాబాద్, సెప్టెంబర్ 06:** నగరంలో శనివారం జరుగుతున్న గణపతి నిమజ్జనోత్సవంలో హైడ్రా భాగస్వామ్యం అయ్యింది. హుస్సేన్ సాగర్ వద్ద జరుగుతున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పర్యవేక్షించారు. హుస్సేన్ సాగర్ వద్ద ఏర్పాటు చేసిన హైడ్రా కంట్రోల్ రూమ్ నుంచి నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. నేరుగా ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. హైడ్రా అడిషనల్ కమిషనర్ శ్రీ ఎన్ అశోక్ కుమార్, హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య గారితో పాటు హైడ్రా DRF అధికారులు శ్రీ జయప్రకాష్, శ్రీ యజ్ఞ నారాయణ, శ్రీ గౌతం, మోహన్ తో పాటు DRF సిబ్బంది పాల్గొన్నారు. హుస్సేన్ సాగర్లో బోటులో తిరుగుతూ హైడ్రా సిబ్బంది గస్తీ కాస్తున్నారు.




## పెనుగోలు కాలనీలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యే చొరవతో నిధులు 4 లక్షలు మంజూరు



**వాజేడు,సెప్టెంబర్6,(డిడి9 వార్త):** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గిరిజనుల సమస్యను స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆ గ్రామంలో 25 పోలు విద్యుత్ వైర్లు అమర్చడానికి సుమారు 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన నిధులతో శుక్రవారం వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆ సమస్య పరిష్కారం కోసం పోల్లను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లాడ ఆదినారాయణ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు సీతారామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ యలం రామకృష్ణ విద్యుత్ శాఖ ఏఈ హర్షద్ అహ్మ ద్ సిబ్బంది పాల్గొన్నారు

## కేటీఆర్ పర్యటన వాయిదా

### కేటీఆర్ పర్యటన వాయిదా - రావులపల్లి రాంప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్ 6 (డిడి9 వార్త):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) భద్రాచలం పర్యటన వాయిదా పడిందని,ఈ నెల 11వ తేదీన జరగాల్సిన ఆయన పర్యటన అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని భద్రాచలం నియోజకవర్గం పార్టీ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ తెలిపారు,తదుపరి పర్యటన వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు

## వెంకటాపురం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా స్వామివారి శోభాయాత్ర.

**ములుగు జిల్లా వెంకటాపురం సెప్టెంబర్ 6 (డిడి 9 వార్త)** స్థానిక రజక బజారులో మరియు శివాలయం వీధిని మరియు జిసిసి బజార్ మర్రిగూడెం నందు కొలువదీరిన గణనాధులు యువతి యువకుల నృత్యాల మధ్య మహిళల కోలాటాల మధ్య నిమజ్జనానికి తరలికి వెళ్లినాయి దీనికి ... ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ అధికారులు మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది భద్రత కల్పించినారు





## కూకట్పల్లి విజయ గణపతి దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**అన్నదాన కార్యక్రమం ప్రారంభం**
**ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాల ప్రదానం**



**కూకట్పల్లి 6 ( డిడి 9 వార్త ):** కూకట్పల్లి నియోజకవర్గం లోని కెపిహెచ్బి డివిజన్ 9వ ఫేస్‌లోని విజయ గణపతి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. తర్వాత స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించిన ఎమ్మెల్యే, ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కలగాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ధ్వంసమైన రోడ్లకు 100 కోట్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర.







**ములుగు జిల్లా వెంకటాపురం సెప్టెంబర్ 6 ( డిడి 9 వార్త ):** వర్షాల కారణంగా మరియు ఇసుక లారీల రీత్యా దెబ్బతిన్న రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని ఏకన్నగూడెం నుండి వెంకటాపురం వరకు పాదయాత్రను ప్రారంభించిన సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడికృష్ణారెడ్డి గారు ఈ పాదయాత్ర ఏడవ తారీఖు .. మధ్యాహ్నం రెండు గంటలకు వెంకటాపురం చేరుకుంటుంది.. రెండు గంటల నుండి ముగింపు సభ జరుగుతుందని .. సభలో స్థానిక ప్రజలందరూ పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా మండల పార్టీ కార్యదర్శి జ్ఞానం వాసు కోరినారు..

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్సల్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# కామ్రేడ్ వెంకటరెడ్డి స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి.**
- **సిపిఎం ఆధ్వర్యంలో శ్యామల వెంకటరెడ్డి 29వ వర్ధంతి సభ**



**భద్రాచలం సెప్టెంబర్ 6 ( డిడి 9 వార్త ):** అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలం ఉమ్మడి డివిజన్ నాయకులు, రైతు సంఘం నేత అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 29వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా వెంకటరెడ్డి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎం వి ఎస్ నారాయణ లు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత కామ్రేడ్ వెంకటరెడ్డి అని అన్నారు. అనేకసార్లు నక్సలైట్లు దాడులు జరిపినా, పార్టీకి రాజీనామా చేయకపోతే ప్రాణాలు తీస్తామని బెదిరించినా బెదరక నమ్మిన సిద్ధాంతంకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. భద్రాచలం డివిజన్లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం, దళారుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం సాగించిన పోరాటానికి బాసటగా నిలిచారని అన్నారు. ఏజెన్సీలోని ఆదివాసి గ్రామాల అభివృద్ధి రోడ్లు, విద్యుత్తు సాగునీరు, త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించారని అన్నారు. కామ్రేడ్ శ్యామల వెంకట రెడ్డి గారి స్ఫూర్తితో వర్గ పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, ఉస్తెల జ్యోతి, కొలగాని రమేష్, కుంజా శ్రీనివాస్,కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు వేణు, నాగలక్ష్మి సీనియర్ నాయకులు బి జె ఎల్ పి దాసు, మురళితదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ధ్వంసం అయిన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండాచరణ్**



**భద్రాచలం చర్ల సెప్టెంబర్ 6 (డిడి9 వార్త):** చర్ల మండల పరిధిలోని గుంపెనగూడెం గ్రామాన్ని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండ చరణ్ చర్ల మండలం నాయకత్వం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఆ క్రమంలో ఆ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపెనగూడం గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోవడం జరిగిందని దీనికి ప్రధానకారణం ఇసుక లారీలేనని అన్నారు. ప్రధాన రహదారి కెపాసిటీ 20 టన్నుల నుండి 35 టన్నుల వరకు ఉందని అధికారులు స్పష్టం చేసినప్పటికీ అదేమీ పట్టించుకోకుండా 60 నుండి 70 టన్నుల వరకు ఉన్న బరువు గల లారీలు రేయానకా పగలనుక ఇష్టానుసారంగా తిరగడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారి మొత్తం సర్వనాశనం అయిందని ఇందుకు కారణం కచ్చి దీ5తంగా ఇసుక ర్యాంపులేనన్నారు. రోడ్లు పూర్తి స్థాయిలో సర్వనాశనం కావడంతో ప్రయాణికులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని, అయన మండి పడ్డారు.వెంకటాపురం వాజేడు చర్ల దుమ్ముగూడెం నుండి భద్రాచలం కు రోగులు మెరుగైన వైద్యంకై అంబులెన్స్ లో వెళు_న్న క్రమంలో ప్రధాన రహదారి సర్వనాశనం కావడంతో వైద్య%శీ% అందక ఇటీవల కాలంలో మరణించిన పరిస్థితులు లేకపోలేదని ఆయన గుర్తు చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రాంత ఎమ్మెల్యేను గెలిపించుకున్నది ఇందుకోసమేనా అని ప్రశ్నించారు. తక్షణమే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతులు చేపట్టి జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని బహుజన సమాజ్ పార్టీగా ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భారత రాజ్యాంగానికి లోబడి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలను మొత్తాన్ని పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కోశాధికారి భాష, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్, కార్యదర్శి గుర్రాల విజయ్ బాధిత ప్రజానీకం పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

- **గోదావరి నది కరకట్ట నిమజ్జనలా ఘాట్ వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**



**భద్రాచలం సెప్టెంబర్ 6 ( డిడి 9 వార్త ) :** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు శనివారం సాయంత్రం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు.అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.
పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.





## వినాయక చవితి ఉత్సవాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 6,(డిడి9 వార్త ):** వినాయక చవితి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జగద్గిరిగుట్ట సి.ఐ కె. నరసింహతో కలిసి డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్, స్థానిక భక్తులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, వారి చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులు, వినాయక కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# వెళ్లి రావయ్యా! మా కోర్కెలు తీర్చేందుకు మళ్లీ రావయ్య

- భద్రాచలం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి.
- రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భద్రగిరికి వినాయక ప్రతిమలు.





**భద్రాచలం సెప్టెంబర్ 6 ( డిడి 9 వార్త )** శనివారం నాడు పలు రాష్ట్రాల నుండి వస్తున్న విగ్రహాలే కాకుండా భద్రాచలంలో నిలిపిన గననాధులను భాజా భజంత్రీలతో . గణపయ్య నామస్మరణలతో ఊరేగింపుగా భద్రాచలం మొత్తం అన్ని ప్రధాన రహదారులో వినాయకుడి ప్రతిమలతో భక్తి పారవస్యంతో దర్శనమిస్తున్నాయి. భద్రాచ లం వద్ద గోదావరి నదిలో గతేడాది 1,300 గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయగా,శనివారం రాత్రి 8 గంటల వరకు 1105 గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు.

**ఈసారి జిల్లావ్యాప్తంగా సుమారు**

2 వేల ప్రతిమలు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణనాథుడికి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు మేళతాళాలు, డప్పుచప్పులతో బాణసంచా కాల్చుతూ, ఊరేగింపుగా గోదావరి తీరంలో ఘాట్కు తరలించి నిమజ్జనం చేశారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు భక్తులను తీరం వరకు అనుమతించలేదు. స్నానఘట్టాల వద్ద స్నానాలు చేసేందుకు అధికారులు షవర్ ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాంచీలు, బోట్ల వద్దకు క్రేన్ల సహాయంతో వినాయక ప్రతిమలను తీసుకెళ్లి గోదావరి మధ్యలో గణనాథులను వదులుతున్నారు. ఘాట్ వద్ద విద్యుత్ సౌకర్యంతోపాటు నిత్యం పోలీసుల నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. నిమజ్జనం కొరకు పలు రాష్ట్రాల నుండి వస్తున్న వినాయక విగ్రహాలతో వస్తున్న భక్తులకు మంచినీటి సౌకర్యం పలు స్వచ్ఛంద సంస్థలు పులిహార ప్యాకెట్లు అందిస్తున్నారు. భద్రాచలం రామాలయం భక్తులతో నిండిపోయింది స్వామివారి దర్శనానికి భక్తులకు క్యూలైన్లలో రద్దీగా ఉన్నారు. ఇప్పటికే వినాయక విగ్రహాలతో వచ్చే భక్తులకు దర్శనం ప్రసాదాలకు ఎటువంటి అసౌకర్యాలు కలగారాదని భద్రాచలం రామాలయం ఈవో సిబ్బందికి సూచనలు అందించారు.

# కెమికల్ ఫ్యాక్టరీ మాటున అక్రమాలు

- హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు
- రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- 13 మందిని అదుపులోకి తీసుకున్న మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు



**హైదరాబాద్,సెప్టెంబర్6,(డిడి9వార్త ):** హైదరాబాద్ నగర శివార్లలో డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. చర్లపల్లి ప్రాంతంలో ఉన్న ఓ కెమికల్ ఫ్యాక్టరీలో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు చేపట్టిన దాడిలో దేశాన్ని షాక్‌కు గురిచేసే నిజాలు బయటపడ్డాయి. దాడిలో అధికారులు 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని ద్వారా మార్కెట్లో దాదాపు రూ. 12 వేల కోట్ల విలువైన ఎండీ డ్రగ్స్ తయారు చేయగలమని అంచనా దేశ వ్యాప్తంగా చలామణి అవుతున్న మాదక ద్రవ్యాల సరఫరా గొలుసులో ఈ ఫ్యాక్టరీ కీలకంగా ఉన్నట్టు గుర్తించారు. ఆపరేషన్‌లో ఇప్పటివరకు 13 మంది అరెస్టు అయ్యారు. వారిలో ఫ్యాక్టరీ యజమానులు, సరఫరాదారులు, ముఖ్య నిర్వాహకులు ఉన్నారని పోలీసులు వెల్లడించారు. అదేవిధంగా బంగ్లాదేశ్‌కు చెందిన ఒక మహిళను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆమె అరెస్టు తరువాతనే ఈ భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీపై దాడి జరగడం గమనార్హం.డ్రగ్స్ తయారీదారులు కెమికల్ ఫ్యాక్టరీ పేరుతో కార్యకలాపాలు సాగిస్తూ, వాస్తవానికి ఎండీ డ్రగ్స్ ఉత్పత్తి చేస్తున్నారని అధికారులు కనుగొన్నారు. ఈ ఉత్పత్తులు దేశంలోని పలు రాష్ట్రాలకు, అంతర్జాతీయ స్థాయిలో కూడా స్మగ్లింగ్ అవుతున్నట్టు అనుమానిస్తున్నారు.

**దేశవ్యాప్తంగా కలకలం**

ఈ ఆపరేషన్‌తో నార్కోటిక్స్ మాఫియా నెట్‌వర్క్‌పై మరోసారి దృష్టి పడింది. తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య మాదకద్రవ్యాల వ్యాపారం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న రా మెటీరియల్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు సమాచారం.మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ అధికారులు కేంద్ర ఏజెన్సీలతో కలిసి మరిన్ని లింకులు వెలికితీయడానికి దర్యాప్తు వేగవంతం చేస్తున్నారు.

# గణేష్ నిమజ్జనంలో హైడ్రా సేవలు

- చెరువుల్లో గస్తీ కాసిన హైడ్రా గజ ఈతగాళ్లు
- సహాయక చర్యల్లో భాగమైన 51 డీఆర్ ఎఫ్ బృందాలు



**హైదరాబాద్, సెప్టెంబరు 06:** హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గణేష్ నిమజ్జనంలో హైడ్రా సేవలందించింది. నగరంలోని అన్ని చెరువుల వద్ద జరుగుతున్న నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించింది. హుస్సేన్ సాగర్, సరూర్‌నగర్, ఐడీఎల్, కాప్రా, సఫిల్ గూడ చెరువులతో పాటు నగరంలో నిమజ్జనం జరుగుతున్న అన్ని చెరువుల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది బోట్లలో తిరుగుతూ గస్తీ నిర్వహించారు. వీరికి తోడు ప్రతి క్రేన్ వద్ద ఒక్కొక్కరు చొప్పున హైడ్రాకు చెందిన 121 మంది గజ ఈతగాళ్లు సేవలు అందించారు. ఏమైనా ప్రమాదం జరిగితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. హుస్సేన్ సాగర్లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్నిహైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పర్యవేక్షించారు. హుస్సేన్ సాగర్ వద్ద ఏర్పాటు చేసిన హైడ్రా కంట్రోల్ రూమ్ నుంచి నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. హైడ్రా అడిషనల్ కమిషనర్ శ్రీ ఎన్ అశోక్ కుమార్, హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య గారితో పాటు హైడ్రా DRFఅధికారులు శ్రీ జయప్రకాష్, శ్రీ యజ్ఞ నారాయణ, శ్రీ గౌతం, శ్రీ మోహన్, ఎస్ ఎఫ్ వోలు, DRF సిబ్బంది పాల్గొన్నారు. హుస్సేన్ సాగర్ తో పాటు ముఖ్యమైన చెరువుల్లో బోటులో తిరుగుతూ హైడ్రా సిబ్బంది గస్తీ కాసారు.












**లి లి మొత్తం 121 మంది గజ ఈతగాళ్లు..లి**

హుస్సేన్‌సాగర్‌తో పాటు.. నిమజ్జనం జరుగుతున్న అన్ని చెరువుల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు సేవలందించాయి. 121 మంది గజ ఈతగాళ్లు చెరువుల దగ్గర మరియు బోట్లపై తిరుగుతూ గస్తీ కాసారు. ఇలా హైడ్రా డీఆర్ ఎఫ్‌కు చెందిన 51 బృందాలు (మొత్తం 745 మంది) గణేష్ నిమజ్జన కార్యక్రమంలో మిగతా విభాగాలతో కలసి పని చేశాయి. హైడ్రా డీఆర్ ఎఫ్ విభాగం అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్యగారు హుస్సేన్ సాగర్‌లో బోటులో తిరిగి గస్తీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆర్ ఎఫ్ వో, డీఎఫ్‌వో, ఎస్ ఎఫ్‌వోల నేతృత్వంలో నగరంలోని పలు చోట్ల హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది విధులు నిర్వహించి.. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించారు. జాతీయ, రాష్ట్ర డీఆర్ ఎఫ్ బృందాలకు సహకారంగా హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు పని చేశాయి.

## మహాదేవపురం లడ్డు రూ.1,70,116కు దక్కించుకున్న గంగుల అంజలి యాదవ్



**సికింద్రాబాద్ ,సెప్టెంబర్ 6,(డిడి9 వార్త):** గాజులరామారం మహాదేవపురంలో గణేశ్ నవరాత్రుల సందర్భంగా జరిగిన లడ్డూ వేలంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ రూ.1,70,116కు లడ్డూను గెలుచుకున్నారు. ప్రత్యేకంగా ఈ వేడుకలో భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని ఈ సంబరాన్ని తిలకించారు ,కన్నులపండుగగా సాగిన లడ్డు వేలం పాటలో అంజలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు,భక్తులు కుటుంబసభ్యులు మధ్య కోలాహలంగా జరిగింది

## వినాయకుడి లడ్డూ రూ. 2 కోట్లు 30 లక్షలు



**రంగారెడ్డి,సెప్టెంబర్6,(డిడి9 వార్త):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రాంతంలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్ మండ్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం రికార్డు సృష్టించింది.
ఈసారి లడ్డు వేలం రూ. 2 కోట్లు 30 లక్షలు పలికింది, స్థానికులు, భక్తులు భారీగా పాల్గొని ఉత్సాహంగా వేడుకను జరిపారు. వేలం రికార్డు%-% రూ. 2.30 కోట్లు పలికింది!

## చెరువులో దూకిన వ్యక్తిని కాపాడిన హైడ్రా




**హైదరాబాద్, సెప్టెంబరు 06:** ఓ వైపు గణేష్ నిమజ్జన ఉత్సవాలు కోలాహలంగా జరుగుతున్నాయి. అందరూ ఉత్సవాల్లో నిమఘ్నమై ఉండగా.. అక్కడికి చేరువలోనే ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ చెరువులో ఈ ఘటన శనివారం జరిగింది. అక్కడే విధుల్లో ఉన్న హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది వెంటనే పరుగులు తీసి చెరువులో దూకిన వ్యక్తిని కాపాడారు. కుటుంబ తగాదాల వల్ల ఆత్మహత్యకు యత్నించానని మహ్మద్ రహీం(35) తెలిపారు. ఈయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. చెరువలోంచి సురక్షితంగా బయటకు తీసి.. కుటుంబ సమక్షంలో పోలీసులకు హైడ్రా సిబ్బంది అప్పగించారు. హైడ్రా సిబ్బంది అప్రమత్తతతో రహీం బతికాడని.. కుటుంబ సభ్యులు తెలిపారు.

## రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం

### రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూధర

**హైదరాబాద్,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు- పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు- పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ- సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు-చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## ట్రంప్‌కు మోడీ మరో షాక్?

### ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):** అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి.

# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది




## సైమా వేడుకల వేదికపై సుకుమార్

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు- గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ- ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్ చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ - రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది. రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాఉ. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.



# సందడి చేయనున్న స్టార్ హీరోలు

ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు స్టార్ యాక్టర్లు థియేటర్లలో సందడి చేస్తుంటారు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు. దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలో వీరు కలవబోతున్నారు.. చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు- పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు- ఇన్‌సైడ్ టాక్.విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్‌పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం. అంతేకాదు కృష్ణా నది తీరాన ది మిస్ విజయవాడ బ్యూటీ- పీజియాంట్, మారథాన్ రేస్, బోటు- రేసు ఫెస్టివల్‌కే హైలెట్‌గా నిలువనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 జరిగే ఈ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కానుంది.





# హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్

## బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ -టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది -టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు- సమాచారం.

# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప-2, కల్కిౌశ) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు-డిగా అల్‌ల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.






# మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు- సమాచారం.

